# వెన్నెల్లో ఏ ము ఆట

-మన్నె సత్యనారాయణ

అడల్ట్స్ ఓన్లీ!

**తు**మ్మెద రెక్కల్లాంటి నల్ల జుట్టు చెవులమీద
తూగుతూ వుంటే- తెలుపు పస ప్ రంగు రాళ్ళు పొదిగిన
కమలాల కాంతి తళుక్కుమంట ంటే- బంగారు
రంగు పిల్కు లాల్చీ బడాయిపో ుంటే- సరి
గంచు సన్న పంచె అంచు చేత్తో ప్టుకుని,
ముత్యాలగూడ చెప్పులు చిరుశ ం చేసు
కుంటూ నడిచే, ఆ సోగ్గాడి పే గోపాలకి
ట్నయ్య! అలా నడిచి వెళ్లే అతన రోజూ
చూసే వోరకళ్ళే, మళ్ళీ మళ్ళీ చ ాస్తూ వుంటాయి!

"ఆ పేరెందుకెట్టారో గాని, నిజ గా గోపాలకి
ట్టయ్యే మీ సోగ్గాడు- ఒకళ్ళా, ఇద్ద !" అందొక
యాభైయేళ్ళ ప్రౌఢ స్త్రీ.

"అదేం కాదులే.. అతను సానా మంచో అది అతని తాతగారి
పేరే" అని సమర్థించిందొక పద్దెనిమిదేళ్ళ ప ుచుపిల్ల.

"అతగాడి మంచితనం నీకే తెలవాలి! శ ఎనక యిల్లే
కదా నీది!" వెటకారంగా అన్నదా ప్రౌఢ స్త్రీ "తాతగారి
పేరంటన్నావ్. ఆ తాతగారి ఇలాసాలు నీకు ల్సా" అందావిడే
మళ్ళీ.

"నాకెలా తెలుస్తాయి! ఆయన కాలపు ుచుదానివి.
నీకే తెలవాలి!" అని దెప్పి పొడిచిందా పడు పిల్ల.

ప్రౌఢ వయాస్సామె మూతి తిప్పుకుంట ప్రక్కకు
తప్పుకుంది. అతను కనుమరుగయ్యే దాక
చూస్తూ నిలబడిందా వయసులోని పడుచ

ఆ రాత్రి బాగా పొద్దుపొయ్యాకా, ఈ స గ్గాడు
యింటికి చేరుకుని ముంగిట మెట్లెక్కి లో చు
తుంటే, అరుగుమీద కూర్చున్న తాతగారు లేసి
అడిగారు.



"ఏరా కిట్నయ్యా! ఈ నిశిరేత్రి దాకా ఎక్కడేం పెత్తనాలు చేస్తున్నావేంటి?"

కిట్నయ్య ముందు కొంచెం తడుముకున్నాడు. తర్వాత సర్దుకున్నాడు.

"ఎన్నెల రాత్రి కదా తాతా! సావాసగాళ్ళు బడికాడ బంతాట ఆడదావన్నారు. ఆడుకుని.." నీళ్ళు నమిలాడు.

"భాగవతంలోని కృష్ణసామి కంటే, ఆయన తాత ఎన్నాకులు చదివాడో కాని, నేను మాత్రం నీకన్నా నాలుగాకులెక్కువే చదివాన్రా కిట్టయ్యా! నా దగ్గరా నీ సాకులు చెప్తుతావ్! నా మనవరాలు పడకటింట్లో పడుకుని నీకోసం ఎదురుచూస్తాంది. తలుపులు తెరిచే వుంచిందిరా!"

"ఒక జామేగా అయ్యింది. ఇంకా మూడు జాముల రేతిరుంది. ఈ మాత్రానికేనా.." అన్నాడు పెద్ద తార్కికుడులాగా.

"తరకం మాటాడతావురా నాముందు! ఆడది మనువాడేది మూడు జాముల మురిపెం కోసం కాదు. నాలుగు జాముల సావాసం కోసం రా"

"అయితే మా నాయనమ్మ, ఈ గోపాలకిట్నయ్యరాయుడి గారి కోసం ఎదురు చూసి చూసి ఎన్ని జాముల నిదర పోగొట్టుకుందో!" అని దెప్పిపొడిచాడు.

"ఒక్క జాము కూడా ఎదురు చూడనివ్వలేదు మీ నాయనమ్మను ఆవిడ గదిలోకొచ్చేటప్పటికే, ముందుగా నేను మంచం మీదుండేవాడ్ని! మగాడన్నాకా మొనగాడు కావాలి! మొదటి జాము నుంచి కోడి కూసేదాకా, నీవు పక్క మీదుంటే చాలు. వేగుచుక్క పొడిచాకా, పాల కావిడేసుకుని బయలుదేరావనుకో! మళ్ళీ రేతిరి మొదటి జాముదాకా నువ్వెక్కడున్నావని అడగదు నీ ఆడది. సమయమెరిగి రాస కార్యం!"

"తాతా, వొప్పుకున్నా.. ఇక నేలోపలి కెల్లనా?"

"ఎళ్ళు మూడుసార్లడిగింది నా మనవరాలు నువ్వు రాలేదేవని.. సత్యభామ అమ్మగారు కోపంతో కృష్ణ సామి వారి తలను తన కాలితో తాకిం

దట! కాతంత జాగ్రత్తగా మనసులో'' అన్నారు తాతగారు నవ్వుతూ.

కిట్నయ్య పడగ్గది దగ్గరకెళ్ళాడు. నిజానికి అప్పటివరకూ తలుపులు తెరిచే వుంచింది. బైట భర్త మాటలు వినబడి గడియ వేసి తలుపులు బిడాయించింది సత్యభామ!.

నిజంగా ఆమె పేరు సత్యభామే! తన మనవడికి పెళ్ళాం చేయాలని కూతురి బిడ్డయిన ఈమెకు, ఈ తాతగారే సత్యభామ అని నామకరణం చేసాడు!

కిట్నయ్య తలుపు తట్టాడు. గురజాడ అప్పారావుగారి మొదటి కథలోలాగా ''తలుపులు తెరవబడలేదు'' 'టింగుమని' పదకొండు కొట్టింది- తాతగారి పెళ్ళపుడు వాళ్ళ మావగారు బహుమానంగా యిచ్చిన పాతకాలపు గోడగడియారం!

''సత్యా, లోనికొచ్చి నిన్ను బతిమాలుకుంటాను. అమ్మా నాన్నా ఇంటారు. ముందు తలుపు తెరువు'' అని బతిమాలుకున్నాడు నెమ్మదిగా. అయినా లాభం లేకపోయింది. కిట్నయ్య మదిలో ఓ మెరుపు!

''మధ్యాన్నం నువ్వుపెట్టిన నాలుగు గారెలు తప్ప, ఇంకేవీ తిన్లేదు. ఆకలవుతాంది. కాస్తైదైనా పెట్టు. కావాలంటే తర్వాత చివాట్లు పెడుదువుగాని'' అన్నాడు నెమ్మదిగా.

'ఆకలేస్తోంది' అంటే స్త్రీలోని 'తల్లి' లేస్తుంది. తల్లికి పగ వుండదు. పట్టుదలా వుండదు- అది తెలుసు కిట్నయ్యకు.

సత్యభామ లేచింది. తలుపు తీసింది. బొబ్బట్ల పళ్ళెం, నీళ్ళ గ్లాసూ టేబిలు మీద పెట్టింది. మళ్ళీ పడుకుంది.

కిట్నయ్యలోనికెళ్ళి గడియ బిగించాడు. భార్య పక్కలో కూర్చున్నాడు. తాతగారి హెచ్చరిక గుర్తుకొచ్చింది. భార్య కాళ్ళకు దగ్గరగా లేకుండా జాగ్రత్తపడ్డాడు!

''సత్యా కోపమొచ్చిందా?'' అంటూ ఆమె భుజం మీద చెయ్యి వేసి తన వైపు తిప్పుకోబోయాడు.

''లేదు. సంతోషంగా వున్నది. ఎక్కడికెళ్లావీరేతిరి దాకా?'' అని కోపంతో వణికే కంఠంతో అంది.

ఇందాకా తాతతో చెప్పిన సాకు తేలిపోయింది! అబద్ధం కట్టేలాగ చెప్పాలంటే, దాని చుట్టూ కొన్ని నిజాల్ని కూడా పోగు చెయ్యాలి అనుకున్నాడు.

''ఇవ్వాల పున్నమి కదా! ఎన్నెల్లో ఏతాము ఆట ఆడదామన్నారు మా సావాసగాళ్ళంతా..కాసేపు ఆడొచ్చాను'' అన్నాడు కాస్త [illegible]గానే.

''ఎవరు నీ సావాసగాళ్ళు? కుమ్మరి కూర్మయ్య మనవరాలా? లేకపోతే కాంతమ్మ కూతురు లచ్చివమ్మా?''

''ఛ.ఛ. ఆళ్ళను నేనసలెరగనే యెరగను, తెల[illegible]''

''అలాగా! కిట్నబాబు చన్నీళ్ళ కూజా కావాల[illegible]రు అని తెచ్చియిచ్చింది

## ఎక్సర్‌సైజ్‌తో సెక్స్ సామర్థ్యం



సెక్స్‌లో విజృంభించాలని అందరూ కోరుకుంటారు. అయితే సెక్స్ సామర్థ్యం అందరిలో ఒకే మాదిరిగా వుండదు. సెక్స్ సామర్థ్యం కోసం పురుషులు లేహనాలు, భస్మాలు, వయాగ్రాలు, ఇంజెక్షన్స్‌ను ఆశ్రయించినా సెక్స్ సామర్థ్యానికి మూడు ముఖ్యాంశాలు వున్నాయంటున్నారు సైంటిస్టులు. మంచి పోషక విలువ లున్న ఆహారం తీసుకోవటం, శారీరకశ్రమ, ప్రశాంతమైన మానసిక స్థితి మంచి డైట్ తీసుకున్నంత మాత్రాన ఇంట్లో కదలకుండా ప్రశాంతంగా కూర్చున్నంత మాత్రాన సెక్స్ సామర్థ్యం పెరగదంట. ప్రతిరోజూ ఎవరైతే కనీసం అరగంటసేపు జాగింగ్, స్కేటింగ్, ఏరోబిక్స్‌లాంటి వ్యాయామాలు చేస్తారో వాళ్ళలో సెక్స్ సామర్థ్యం అద్భుతంగా వుంటుంది. బ్రిటిష్ కొలంబియా యూనివర్శిటీ పరిశోధనలను బట్టి నిర్ధారణ అయ్యిందేమంటే నిత్యం వ్యాయామం చేసేవాళ్ళ సెక్స్ సామర్థ్యం ఇనుమడిస్తుందట. ఓ పరిశోధనలో ఇరవై[illegible]ంది స్త్రీ పురుషులకు బ్లూఫిల్ములు చూపిస్తే వారికంటే నిత్యం ఎక్సర్‌సైజు చేస్తే[illegible], పురుషుల్లో సెక్స్ సామర్థ్యం నలభై శాతం దాకా ఎక్కువగా వుందట.

-ఆదెళ్ళ

రాధమ్మ ఈ సందేశ''

''రాధమ్మ యవరు?'' అనడిగాడు తెలియనట్లే.

''కిట్నయ్య ప్రియురాలు, కూర్మయ్య మనవరాలు!'' వెటకారంగా అంది.

''నన్ను నమ్ము నా మరదలా! నాకేవీ తెలవదు'' అన్నాడు వేడుకోలుగా గెడ్డం పట్టుకుని.

సత్యభామ మనసులో ఏదో నిర్ణయానికొచ్చింది.

''అయితే ఎన్నెల్లో ఏతాము ఆట మనిద్దరం ఆడదావా బావా?'' అంది.

''మనిద్దరవా? ఎక్కడ?'' అన్నాడు బిత్తరపోతూ

''ఎక్కడేంటి? నీవాడినచోటే! ఏతామున్న చోటే!''

''అక్కడికి నువ్వు రాలేవు. మరోసారి చూద్దాంలే'' అన్నాడు.

''నువ్వెళ్ళగా లేంది, నే రాలేనా? కిట్నయ్య బావుండగా, నాకేంటి భయం! మరెప్పుడో కాదు, ఇప్పుడే నడు'' అని తాను మంచం మీద నుండి లేచి, అతని రెండు చేతులూ పట్టుకుని లేపింది. టేబిలు దగ్గరకు తీసుకెళ్ళి, బొబ్బట్లు నోట్లో కూరి మరీ తిని పించింది. '' నడు వెళదాం'' అని లేవదీసింది.

'నా బండారం తేల్చడానికే ఇదంతా చేస్తున్నది. ఇప్పుడు కాదంటే గొడవ చేస్తది. అంతా లేస్తారు. మెల్లగా కాలవ దాకా తీసుకెళ్ళి కాస్త కోపం చల్లార్చి వెనక్కు తీసుకురావచ్చు' అనుకున్నాడు.

ఇద్దరూ బైటకెళ్ళడం చూసి తాతగారడిగాడు.

''ఎక్కడికి రా ఈ యాలప్పు డెలతన్నారు?''

''ఎన్నెల్లో ఏతాము ఆట చాలా బావుందంట తాతా! ఇప్పుడు దాకా నీ మనవడు సావాసగాళ్ళతో ఆడుకుని వచ్చాడంట! అంత బావుండేదైతే, మనిద్దరం ఆడుకుందాం అని తీసుకెళ్తన్నాను'' అంది సత్య వ్యంగ్యంగా.

తన మనవడు పెళ్ళానికి సర్ది చెప్పలేక, చతికిలపడ్డాడని గ్రహించాడు తాతగారు. ఇంద్రలోకంలో వున్న పారిజాత పుష్పం తెచ్చియిమ్మని సత్యభామ అమ్మవారు పట్టుపట్టినపుడు, గోపాలకృష్ణుల వారిక్కూడా యింత యిబ్బంది కలిగి వుండదు! ఎలా జయించుకొస్తాడో చూద్దాం అనుకున్నాడు.

''ఇప్పుడెందుకమ్మా'' అన్నాడు వారిందామని

''ఇప్పుడు కాకపోతే మధ్యాన్నంవేళ వెన్నెల కాస్తుందా తాతా! నీ మనవడికేం పర్వాలేదులే. నేనున్నాగా తోడు!..ఇదిగో తాతా! నీకు నిదరరాకపోతే, మేం వచ్చే దాకా అరుగుమీదే కూర్చునుండు. నిదరొస్తే లోనికెళ్ళి పడుకో. తలుపులు తెరిచే వుంచింది అమ్మమ్మ'' అనేసి కిట్నయ్య చేయి పట్టుకుని ముందుకెళ్ళిపోయింది.

''అమ్మ పిల్లా! సత్యభామ పేరు పెట్టినందుకు నీకెంత పవరొచ్చింది!'' అను

...నవ్వుకున్నాడాయన.

భార్యాభర్తలిద్దరూ దారినపడి నడుస్తు... రు.

వెన్నెల రాత్రి. చల్లనివేళ నడవగా నడవ... వాళ్ళిద్దరి మనసులూ కాస్త చల్లబడ్డాయి. చల్లబడిన కిట్నయ్య మనసులో కా... ధైర్యం చిగిర్చింది.

'ఏతాము చూపించే తీసుకొస్తాను. నేనె... సుకోడిపోవాలి!' అనుకున్నాడు.

ఏతాము చేనుకెళ్ళాలంటే కాలవ దాటా... తాటిపట్టెల మీదుగా.

''భయం లేదులే. నా చెయ్యి గట్టిగా ప... కో, తీసుకెళతాను'' అన్నాడు.

''ఎందుకు భయం? నేను రైతుబిడ్డను. ...ట్టెలు, దోనెలూ, చెట్లు పుట్టలూ దాటాకనే నీ యింటికి కాపరమొచ్చాను! బా..., నా చెయ్యి గట్టిగా పట్టుకో. నిన్ను నేను నడిపించుకు తీసుకెళ్తాను'' అ... తని చేయి గట్టిగా పట్టుకుని చురుగ్గా అతన్ని నడిపించుకుని ఆవలి గట్టు... తీసుకెళ్ళింది సత్యభామ!

భార్య సత్తా యేవిటో ఇప్పుడిప్పుడే తె... స్తోంది కిట్నయ్యకు.

సత్య చేయి పట్టుకుని గట్లమ్మటా, చేల... టా నడిపించుకుని వెళుతున్నాడు. ఆ వెన్నెల వెలుగులో, ప్రకృతి ప్రాంగణంలో... అలా భర్త చేయి పట్టుకుని నడిచి వెళుతుంటే, మధురానుభవాల వనానికి వె... న్నట్లనిపించిందామెకు!

ఇద్దరూ ఏతాము దగ్గరకొచ్చారు. ఆ చే... ఒక దిమ్మ వుంది. దిమ్మకు దిగువగా పెద్ద బావి వుంది. ఆ బావిలో ఏతాము... ర్పాటు చేసారు. బావి ప్రక్కన గుబురుగా పెరిగిన గున్నమామిడి చెట్టుతో... టు, మరికొన్ని చెట్లున్నాయి. ఎదురుగా కొంతదూరంలో తాటి తోపువుంది. ...రోవైపు జువ్వి, గానుగ చెట్లున్నాయి. అక్కడక్కడా ఏకాకితత్వాన్ని ప్రద... స్తూ కొన్ని తాటి చెట్లు నిటారుగా నిలబడి వున్నాయి.

పున్నమి రాత్రి పాలనురుగులాంటి చల్ల... వెన్నెల వర్షిస్తుంటే, ప్రకృతి పరవశిస్తున్నది! ప్రకృతి సాన్నిహిత్యంలో వున్న ఆ ... వ దంపతులిరువురూ, ఆ కమనీయ సన్నివేశంలో మధురభావనలతో పుల... చిపోతున్నారు. సత్యభామ తన భర్తరాసలీలా విలాసాలన్నీ మరిచిపోయిందా... మయంలో. అతనే తన భర్త, తన ప్రియుడు, తన తనువును తరింపచేసే పుర... డు అనిపించిందామెకు!

''బావా!'' అంది పరవశంతో.

కిట్నయ్య ఆమె చేతిని అందుకుని తన ... ము చుట్టూ తిప్పుకుని, ఆమెను పొదివి పట్టుకుని బావి దగ్గరకు తీసుకెళ్ళాడు.

''సత్యా! ఇదే ఏతాము. నేను దీనిపై ను... ను. నువ్వు కింద నుంటావు. ఏతాము మీద దిగువ నుండి పైకి నేనొకసారి... డుస్తాను. ఏతాముకు వేలాడుతున్న ఇనప చేద బావిలోకి దిగుద్ది. నీవు చే... కి నీరు నింపుతావు. నేను తిరిగి ఏతాము మీద దిగువకు నడుస్తాను. చేదపైకి... స్తుంది. నీవు చేదనందుకుని, ఆ నీటిని బోదెలోకి వొంపుతావు. నీరు చేలోకి... రుతుంది- ఇలాగే మరోసారి, మరోసారి..నేను కిందకూ పైకీ తిరుగుతాను... నువ్వు కింద నుంచి సాకారం చేస్తావు- ఇదే ఏతాము ఆట! ఆడుదామా?''... ని చెప్పాడు.

''అలాగే'' అని, చీరను పైకి కచ్చాబోసింది. జడను ముడివేసింది. తన భార్యలో జానపద పడుచును చూసాడు కిట్నయ్య! మురిసిపోయాడు. తన లాల్చీ విప్పి చెట్టుకొమ్మకు తగిలించాడు. పంచెను పైకి ఎగకట్టాడు. ఏతాము మీద కెళ్ళి నిలబడ్డాడు.

ఒక వెదురు కర్రను 'బాలన్సు' కోసం రెండు చేతుల్తోనూ పట్టుకుని, ఏతాము మీద ముందుకు నడిచ్చాడు. ఏతాము బావి మీదకు వంగింది. చేదతో వున్న వెదురుకర్ర బావిలోకి దిగింది. సత్య ఒక కాలు నూతి గట్టుమీద అని, రెండో కాలు నేల మీద నిలిపింది. బావిలోకి దిగిన వెదురుకర్రను రెండు చేతుల్తోనూ వొడిసి పట్టుకుని కదిలించింది. చేదలో నీరు నింపింది. కిట్నయ్య కిందకు నడిచాడు. ఏతాము పైకి లేచింది. సత్య చేదనందుకుని, బోదెలోకి నీరు వొంపింది.

కిట్నయ్య పైన ముందుకూ వెనకకూ నడుస్తున్నాడు. క్రింద సత్య బావి నుండి నీరు చేది సహకరిస్తున్నది. అలాగ- మరోసారి.. మరోసారి..ఎన్నిసార్లో! అదొక కేళీ విలాసమయ్యింది వాళ్ళిద్దరికీ! ఆ కేళీలో ఆమె శరీర కదలికల్లోని ఒయ్యారమూ, హొయలూ చూస్తున్నాడతను. మీద కదలాడే అతనిలోని మగటిమి చూసి మురిసిపోతున్నదామె. ఆ కేళిలో వాళ్లు పొందుతున్నది విలాసానందమే కాదు, శ్రామికానందం కూడా!

కేళి సాగుతోంది. అలుపు తెలియడం లేదు వాళ్ళకు. సమయం తెలియడం లేదు. కాలమూ తెలియడం లేదు.

'ఎంత ఆనందంగా వుందీ ఏతాము ఆట! రాధమ్మ, లచ్చువమ్మలతో కూడా బావ ఇలాగే ఆడతాడా? పాపం వాళ్ళకు మాత్రం ఆనందం కావద్దా! అందుకే బృందావనమది అందరిదీ అన్నారు. నిజమే!' అనుకుంది సత్య! 'కాని.. అమ్మో గోవిందుడు మాత్రం నావాడే కావాలి అందరివాడూ కావడానికి నేనొప్పుకోను' అనుకుంది.

ఆ భావన రాగానే, 'బావా' అని అసంకల్పితంగానే పిలిచింది.

''ఏంటి సత్యా, ఆపుచేయనా?'' అన్నాడు కిట్నయ్య, అలసిపోయిందేమోనని.

''వద్దొద్దు. ఆపొద్దు. నీ నడక సాగనీ. కాని పక్క సూపులు చూడమాకు బావా, నే పడిపోతాను'' అంది.

''పైనున్నది నేను కదా. పక్క సూపులు చూస్తే, నేనే పడతాను. నువ్వెందుకు పడతావ్?'' అన్నాడు అర్థంకాక.

''అదే, అదే! నువ్వు పడ్డా నేను పడ్డట్టే కదా'' అని సర్దుకుంది.

''అలాగే! ఏతాము వంకా, నీ వొంటి వొంపుల వంకా సూస్తున్నాను. ఈ సమయంలో మరో వంకెందుకు సూత్తాను'' అన్నాడు. తృప్తిపడిందామె.

శ్రమ వలన చిరుచెమటలు కమ్మాయి ఇద్దరి శరీరాల నిండా. కాలం తెలియడం లేదు వాళ్ళకు. కాలక్రమాన్ని తెలియచేస్తూ 'కొక్కొరోకో' అని కోడి కూసింది.

కిట్నయ్య ఏతాము దిగి ఆమె దగ్గరకొచ్చాడు. భార్య రెండు భుజాలూ నొక్కి పట్టుకుని దగ్గరకు తీసుకున్నాడు. శ్రమించినందు వలన కలిగిన చెమట బిందువులతో ఆమె మరింత అందంగా కనిపించింది. ఆమె ముఖంలో అనంతమైన తృప్తిని చూసాడు!

''సత్యా! ఎలా వుంది ఎన్నెల్లో ఏతాము ఆట?'' అన్నాడు ఆప్యాయంగా.

''ఏమని చెప్పను! మనం తోడిన నీరు పారి నేల తల్లి చల్లగా వుంది! చెట్లన్నీ చిగిర్చి పూయడానికి సిద్ధపడుతున్నాయి. మొక్కలు మొగ్గ తొడుగుతున్నాయి! నేలమీద పైరు నిండుగా వుంది! ఇప్పుడు లోకమంతా అందంగా కనిపిస్తోంది! అంతులేని ఆనందంగా వుంది. బావా! ఇక మాట లొద్దు. మాటిమాటికీ నా నోరు మూసివేయి! నను మాటాడనీకు!'' అంటూ తన రెండు చేతుల్నీ కిట్నయ్య నడుము చుట్టూ బిగించి, చిరుచెమటల్తో తడిసిన అతని గుండెలమీద తల వాల్చింది సత్య. ★

